KR TV

# మన క్రాంతి

ఇది వాస్తవ పత్రిక...








Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి : 01 | సంచిక :100 | సోమవారం 10 మార్చి 2025 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు : 8 | వెల: 3 రూ/-


# భారత్‌దే

## ఛాంపియన్స్ ట్రోఫీ

అద్వితీయమైన ప్రదర్శనతో టీమిండియా మరోసారి విశ్వవిజేతగా నిలిచింది. అసాధారణ ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని సొంతం చేసుకుంది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి ముచ్చటగా మూడో సారి ఈ మినీ ప్రపంచకప్‌ను ముద్దాడింది.

- న్యూజిలాండ్‌పై ఘన విజయం




sports page - 7

## కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు ప్రకటన..

## అనుహ్యంగా

# రేసులోకి రాములమ్మ



తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. సుదీర్ఘ కసరత్తు అనంతరం కాంగ్రెస్ హై కమాండ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఫైనల్ చేసింది. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్ పేర్లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే.. పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

2 లో

## సమాజానికి సేవ చేయడం తప్ప

# నాకు మరో ఆలోచనలేదు



నన్ను ఆశీర్వదించిన ఈ సమాజానికి సేవ చేయడమే తప్ప నాకు మరో ఆలోచన లేదు. అభిమానంతో మీరు నన్ను గుండెల్లో పెట్టుకుంటే మీ కుటుంబ సభ్యుడిలా మిమ్మల్ని ఆదుకుంటా'నంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో జరిగిన పద్మశాలి మహాసభకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఆత్మగౌరవంలోనే కాదు.. త్యాగంలోనూ పద్మశాలీలు ముందుంటారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీనే ఇందుకు నిదర్శనం. తెలంగాణ ఉద్యమం పురుడుపోసుకునేందుకు తన సొంత ఇంటినే వేదిక చేసిన వ్యక్తి కొండా లక్ష్మణ్ బాపూజీ.

అలాంటి వ్యక్తి మరణిస్తే గత ప్రభుత్వం నివాళులు అర్పించని సంఘటనను పద్మశాలి సమాజం మరిచిపోలేదు. తెలంగాణ ఉద్యమంలో ముందున్న మరో వ్యక్తి టైగర్ ఆలే నరేంద్ర. ఆలే నరేంద్రను కాంగ్రెస్ పార్టీ కేంద్ర మంత్రిని చేస్తే.. ధృతరాష్ట్ర కౌగిలితో కెసీఆర్ ఆయన్ను ఖతం చేసిన సందర్భాన్ని గుర్తు చేస్తున్నా అన్నారు .

2 లో

## మహిళా దినోత్సవం రోజు కూడా

# పచ్చి అబద్ధాలు..

- సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు



మహిళ సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.. నిజంగా రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. మహిళ దినోత్సవం రోజు కూడా సీఎం రేవంత్ రెడ్డి తన అబద్ధాల పరంపర కొనసాగించారని ఎద్దేవా చేశారు. మహిళ సంఘాలకు గత 11 నెలల కాలంలో ఒక్క పైసా వడ్డీ లేని రుణం కూడా విడుదల చేయలేదని అన్నారు.

2 లో

## చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్.. రుణ మాఫీపై మంత్రి కీలక ప్రకటన..



2 లో




## కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చింది..

# కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది జీరో అని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎంపీ బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకావాలని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలకు ఫోన్లు చేసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాచారం ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తూతూ మంత్రంగా చెప్పారని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు.

2 లో

# ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి మృతదేహం వెలికితీత



2 లో

ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని ఎట్టకేలకు వెలికితీశారు. మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ వెలికి తీసుకొచ్చింది. అతన్ని టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్‌గా అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.

ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 16వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇంకా 8 మంది కార్మికుల జాడ తెలియలేదు. ఇక రోబోల వినియోగం తప్పదని అధికారులు అంటున్నారు.

## నేటిమాట

"ప్రజాస్వామ్యంలో ప్రజలే దేవుళ్లు, నాయకులు వారి సేవకులు కావాలి."



-ఎన్.టి.రామారావు

## వెలిగొండకు

# కృష్ణా, గోదావరి నీళ్లు తెస్తా

- ఏపీ సీఎం చంద్రబాబు

ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి.. అటు కృష్ణా నుంచి, ఇటు గోదావరి నుంచి నీళ్లు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీలోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో శనివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వెలిగొండ ప్రాజెక్టు ఇవ్వండి.. శ్రీశైలం నుంచి నీళ్లు తెండి.. అని మీరు అడిగితే నేనే ఫౌండేషన్ వేశాను.. మధ్యలో గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి చేసినట్లు, నీళ్లిచ్చినట్లు మభ్యపెట్టాడు. కానీ చేయలేదు.

ఇప్పుడు నేను చెప్తున్నా. నేనే ప్రారంభించి నీళ్లు మీకు ఇస్తా. నీళ్లుంటే సంపద వస్తుంది. నీళ్లుంటే డైనమిజం వస్తుంది.



2 లో

## ఏపీ కూటమి పాలనపై యువతలో తీవ్ర అసంతృప్తి

## : సజ్జల రామకృష్ణారెడ్డి

2 లో



# సమాజానికి సేవ చేయడం తప్ప నాకు మరో ఆలోచనలేదు'

**మొదటి పేజీ తరువాయి**

ఏ అవకాశం వచ్చినా పద్మశాలి సోదరులకు న్యాయం చేయడమే మా ప్రభుత్వ విధానం. కేంద్రంతో మాట్లాడి ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేయడమేకాదు.. దానికి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెట్టుకున్నాం. ఆసిఫాబాద్ మెడికల్ కాలేజీకి కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు పెడతామని ఈ వేదికగా ప్రకటిస్తున్నాం. ఆ బాధ్యతను మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావుకి అప్పగిస్తున్నా.

మహిళా స్వయం సహాయక సంఘాలకు ఇచ్చే రూ.600 కోట్ల విలువైన 1 కోటి 30 లక్షల చీరల ఆర్డర్‌ను నేతన్నలకు ఇచ్చి చేనేతను ఆదుకుంటున్నాం. మీరు అడిగింది ఇవ్వడమే నా కర్తవ్యం. నన్ను ఆశీర్వదించిన ఈ సమాజానికి సేవ చేయడమే తప్ప నాకు మరో ఆలోచన లేదు. అభిమానంతో నన్ను గుండెల్లో పెట్టుకుంటే మీ కుటుంబ సభ్యుడిలా మిమ్మల్ని ఆదుకుంటా.

రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కులగణన నిర్వహించి బలహీనవర్గాల లెక్క తేల్చాం.. ఇది ఇష్టం లేని వారు లెక్కలు తప్పని మాట్లాడుతున్నారు. కులగణనపై అసెంబ్లీలో తీర్మానం చేస్తే ప్రధాని మోదీ మెడపై కత్తిలా వేలాడుతుందని బీఆర్ఎస్, బీజేపీ లెక్కలు తప్పు అని మాట్లాడుతున్నాయి. బలహీన వర్గాల హక్కులను కాలరాసి వారి గొంతులను నులిమేసే కుట్ర జరుగుతోంది.కేసీఆర్ లెక్కలో ఉన్నత కులాలు 21 శాతం అయితే%ూ% నేను చేసిన లెక్కలో ఉన్నతకులాలు 15.28 శాతం మాత్రమే.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా మొగ్గలోనే తుంచేయాలనే కుట్ర జరుగుతోంది

ఈ కుట్రలను బీసీ సమాజం తిప్పికొట్టాలి.ఇతర రాష్ట్రాల ఎన్నికలలోనూ ఇక్కడి పద్మశాలీల పాత్ర కీలకంగా వ్యవహరిస్తున్నారు. కోటి రూపాయలతో షోలాపూర్‌లో పద్మశాలీ ఆత్మగౌరవాన్ని నిలిపేలా మార్కండేయ భవనం నిర్మించేందుకు సహకరిస్తాం. ఆర్థిక, రాజకీయంగా, ఉపాధి, ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీ కోసం క్రియాశీలక నిర్ణయాలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. మీ ఆత్మగౌరవాన్ని నిలబెట్టి మీ సోదరుడిగా అండగా ఉంటానని ఈ వేదికగా హామీ ఇస్తున్నా'అని వ్యాఖ్యానించారు.

# కేంద్రం తెలంగాణకు ఏం ఇచ్చింది.. కాంగ్రెస్ ఎంపీ ఓపెన్ ఛాలెంజ్

కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇచ్చింది జీరో అని మహబూబాబాద్ ఎంపీ బలరాం నాయక్ విమర్శించారు. ఆదివారం హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో ఎంపీ బలరాం నాయక్ మీడియాతో మాట్లాడారు. ఆల్ పార్టీ ఎంపీల సమావేశానికి హాజరుకావాలని బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ ఎంపీలకు ఫోన్లు చేసి తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాచారం ఇచ్చారని గుర్తుచేశారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు తూతూ మంత్రంగా చెప్పారని అనడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. పదే పదే ఢిల్లీకి సీఎం రేవంత్‌రెడ్డి వెళ్తున్నారని బీజేపీ, బీఆర్ఎస్ నేతలు ప్రశ్నిస్తున్నారని చెప్పారు. సీఎం, మంత్రులు ఢిల్లీకి ఎందుకు వెళ్లారో ఏ ఏ ప్రాజెక్టులు తెలంగాణకు కావాలని కేంద్ర ప్రభుత్వ పెద్దలను అడిగారో ఎంపీ బలరాం నాయక్ వివరించారు.

తెలంగాణ అభివృద్ధి కోసం నిన్నటి సమావేశానికి కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఎందుకు రాలేదని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నించారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు ఒక్కటేనని.. కలిసి డ్రామాలు ఆడుతున్నాయని ధ్వజమెత్తారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నుంచి ఎవరో ఒక్కరూ నిన్న జరిగిన ఎంపీల సమావేశానికి వస్తారని అనుకున్నామని చెప్పారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీల నేతలకు ప్రజల సమస్యలు పట్టవని అన్నారు. కాంగ్రెస్ మీద కుట్రలు చేయడం తప్ప ఆ రెండు పార్టీల నేతలకు వేరే పని లేదని విమర్శించారు. కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి కేటాయింపులు చేయకుండా తెలంగాణ ప్రభుత్వాన్ని ఇబ్బందులు పెడుతున్నారని ఎంపీ బలరాం నాయక్ ఫైర్ అయ్యారు.

సీఎం రేవంత్ రెడ్డి మీద బీజేపీ నేతలు నిందలు వేస్తున్నారని ఎంపీ బలరాం నాయక్ మండిపడ్డారు. ప్రజా భవన్‌లో సమావేశం పెడితే.. అధికారులు కూడా వస్తారని చెప్పారు. ప్రజా భవన్ అందరిదీ ఏ పార్టీ ఎంపీలు అయిన రావచ్చని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడితే కొత్త అప్పులు ఇస్తామని కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెడుతోందని ఆగ్రహించారు. తెలంగాణ అభివృద్ధిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఇంటికి కూడా వెళ్లి చర్చిస్తాం.. గతంలో కూడా వెళ్లామని గుర్తుచేశారు. ఇతర రాష్ట్రాలకు కేంద్ర బడ్జెట్‌లో ఇచ్చింది ఎంత.. తెలంగాణకు ఇచ్చింది ఎంత... బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని ఎంపీ బలరాం నాయక్ సవాల్ విసిరారు. తెలంగాణకు కరెంట్ ఇచ్చే సీలేరు ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కి ఎందుకు ఇచ్చారని ప్రశ్నించారు. తెలంగాణ నుంచి కేంద్రానికి కడుతున్న టాక్స్ ఎంత.. కేంద్రం తెలంగాణకు ఇస్తుంది ఎంత అని ఎంపీ బలరాం నాయక్ ప్రశ్నల వర్షం కురిపించారు.

# ఏపీ కూటమి పాలనపై యువతలో తీవ్ర అసంతృప్తి : సజ్జల రామకృష్ణారెడ్డి



ఏపీలో కూటమి పాలన పై యువత తీవ్ర అసంతృప్తిలో ఉందని వైసీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. తాడేపల్లి పార్టీ కార్యాలయం నుంచి వైసీపీ రీజనల్ కోఆర్డినేటర్లు, జిల్లా అధ్యక్షులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగులు, యువకులు, విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

కూటమి ప్రభుత్వం సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడంతో లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చెందుతున్నారని అన్నారు. మొత్తం రూ. 3,990 కోట్ల మేరకు ఫీజు రీయిబర్స్‌మెంట్ బకాయిలు ఉంటే ఈ బడ్జెట్‌లో కేవలం రూ. 2,600 కోట్లు మాత్రమే కేటాయించడం దుర్మార్గమని పేర్కొన్నారు.

విద్యార్థుల సంఖ్యను కుదించేందుకు ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ఈనెల 12న యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, వైసీపీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలోని వాడవాడలా పార్టీ ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించాలని పార్టీ ప్రతినిధులకు సూచించారు.

# రేవంత్ సర్కార్ విప్లవాత్మక నిర్ణయం..

## రూ.11,600 కోట్లతో 55 స్కూళ్ల నిర్మాణం.. జీవో విడుదల

సంచలన నిర్ణయాలతో దూసుకుపోతున్న రేవంత్ రెడ్డి సర్కార్ మరో విప్లవాత్మక నిర్ణయాన్ని అమలు చేసే దిశగా అడుగులు వేస్తోంది. అదే.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణం. కాగా.. ఈ పాఠశాలల నిర్మాణంపై ప్రభుత్వం కీలక ముందడుగు వేసింది. ఈ మేరకు.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఖమ్మం జిల్లా మంత్రులు, ఇతర నేతలతో కలిసి ఆదివారం భట్టి విక్రమార్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాట్లాడిన భట్టి.. అంతర్జాతీయ ప్రమాణాలతో పేద విద్యార్థులకు ఉన్నత విద్య అందించబోతున్నట్లు తెలిపారు.

ఈ మేరకు.. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణంలో భాగంగా.. రూ.11,600 కోట్లతో 55 పాఠశాలు మంజూరు చేస్తున్నట్టుగా జీవో విడుదల చేశామని భట్టి విక్రమార్క తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో.. టెక్నాలజీతో నిర్మించనున్న ఈ రెసిడెన్షియల్ స్కూళ్లు.. ప్రైవేటు విద్యారంగంలోనే కాదు దేశంలో కూడా ఎక్కడా లేవని భట్టి విక్రమాక్ర చెప్పుకొచ్చారు.

ఒక్కో పాఠశాల 20 నుంచి 25 ఎకరాల ప్రాంగణంలో.. అద్భుతమైన క్రీడా మైదానాలతో, టీచింగ్ స్టాఫ్ కూడా అక్కడే ఉండే విధంగా కావాల్సిన వసతులు కల్పించనున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు. డిజిటల్ ఎడ్యుకేషన్, మినీ థియేటర్ సహా అధ్భుతమైన డిజైన్ చేసి.. పేద విద్యార్థుల కోసం అత్యున్నత ప్రమాణాలతో పాఠశాలల నిర్మాణం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు ప్రపంచంతో పోటీ పడే సిలబస్‌ను ఏర్పాటు చేయబోతున్నట్లు భట్టి తెలిపారు.

ఈ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులు ప్రపంచాన్ని శాసించే కంపెనీల్లో పనిచేసే విధంగా తీర్చిదిద్దుతామని భట్టి విక్రమార్క చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ సూచనలతో విద్యపై ఫోకస్ పెట్టినట్టు చెప్పుకొచ్చారు. సమాజానికి మేలు చేయాలనే ఆలోచనతోనే ఇందిరమ్మ ప్రజాప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నా కూడా.. ప్రతి పైసా ప్రజల కోసం ఎలా ఖర్చు చేయాలా..? అని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు భట్టి వివరించారు. ఈ పాఠశాలలను పేదలు పూర్తిగా వినియోగించుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

# మహిళా దినోత్సవం రోజు కూడా పచ్చి అబద్ధాలు.. సీఎం రేవంత్‌పై హరీష్ రావు విమర్శలు

మహిళ సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చెప్పారు.. నిజంగా రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఎక్కడ ఇచ్చారో చెప్పాలని మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. మహిళ దినోత్సవం రోజు కూడా సీఎం రేవంత్ రెడ్డి తన అబద్ధాల పరంపర కొనసాగించారని ఎద్దేవా చేశారు. మహిళ సంఘాలకు గత 11 నెలల కాలంలో ఒక్క పైసా వడ్డీ లేని రుణం కూడా విడుదల చేయలేదని అన్నారు.

మహిళ దినోత్సవం సందర్భంగా పరేడ్ గ్రౌండ్లో సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు హరీష్ రావు కౌంటర్ ఇచ్చారు. ఈ మేరకు ఆదివారం తెలంగాణ భవన్లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మహిళ దినోత్సవం రోజున పరేడ్ గ్రౌండ్ సాక్షిగా సీఎం రేవంత్ రెడ్డి పచ్చి అబద్ధాలు మాట్లాడారని విమర్శించారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి నిజాలు మాట్లాడాలని హితవు పలికారు.

మహిళా సంఘాలకు రూ.21 వేల కోట్ల వడ్డీ లేని రుణాం అనేది అవాస్తవమని.. నిన్నటి సభలో సీఎం రేవంత్ రెడ్డి మాటలు వినలేక మహిళలు వెళ్లిపోతుంటే పోలీసులు అడ్డుకున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మా ప్రభుత్వం యూనిఫాం కుట్టేందుకు మహిళ సంఘాలకు రూ.50 చొప్పున ఇచ్చాం.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కూడా అవే రూ.50 ఇచ్చారని మహిళలు చెబుతున్నారు. కానీ రూ.75 ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు చెప్పారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అబద్ధానికి ప్యాంట్, షర్ట్ వేస్తే సీఎం రేవంత్ రెడ్డి అని విమర్శించారు. మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి మృతదేహం వెలికితీత

ఎస్ఎల్బీసీ టన్నెల్ నుంచి ఒక మృతదేహాన్ని ఎట్టకేలకు వెలికితీశారు. మృతదేహాన్ని రెస్క్యూ టీమ్ వెలికి తీసుకొచ్చింది. అతన్ని టీబీఎం ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ గా అనుమానిస్తున్నారు. వెలికితీసిన మృతదేహాన్ని నాగర్ కర్నూల్ ఆస్పత్రికి తరలించారు.

ఎస్ఎల్బీసీ టన్నెల్‌లో 16వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. ఇంకా 8 మంది కార్మికుల జాడ తెలియలేదు. ఇక రోబోల వినియోగం తప్పదని అధికారులు అంటున్నారు. ఆ మేరకు చర్యలకు ఉపక్రమిస్తున్నారు.

చివరి 50 మీటర్ల ప్రాంతంలో సహాయక చర్యలు క్లిష్టంగా మారాయి. టెన్నెల్ ఎండ్ పాయింట్‌లో కీలక స్పాట్స్‌ను గుర్తించారు. కీలకమైన స్పాట్స్‌లో ర్యాట్ హోల్ మైనర్ల తవ్వకాలు చేపట్టారు. రెస్క్యూలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులు పాల్గొంటున్నారు.

జీపీఆర్, కేడవర్ డాగ్స్ గుర్తించిన ప్రదేశాలలో చిక్కుకున్న వారి ఆచూకీ కోసం తవ్వకాలు ముమ్మరం చేశారు. టీబీఎంకు ఎడమ పక్కన కనిపించిన ఓ మృతదేహానికి సంబంధించిన చేయిని గుర్తించారు. మృతదేహం పూర్తిగా కాంక్రీట్‌లో కూరుకుపోయింది. డ్రిల్లింగ్ ద్వారానే బయటికి తీసేందుకు ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు ఆ మృతదేహాన్ని బయటకు తీసుకొచ్చింది రెస్క్యూ టీమ్.

# చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్.. రుణ మాఫీపై మంత్రి కీలక ప్రకటన..



చేనేత కార్మికులకు మంత్రి గుడ్‌న్యూస్ చెప్పారు. చేనేతల రుణాలు వచ్చే బడ్జెట్ లో మాఫీ చేస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ రోజు నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహించిన అఖిల భారత పద్మశాలి మహాసభలో ఆయన ప్రసంగించారు. "మీకు నష్టం జరిగే ఏ పని చేయదు. నేతన్నలకు సాయం చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నాం. కుల గణన విషయంలో రేవంత్ రెడ్డిని చాలా మంది వ్యతిరేకించారు. కానీ రాహుల్ గాంధీ మాట నిలబెట్టేందుకు కుల గణన చేశారు. కుల గణన చేసిన ఏకైక సీఎం రేవంత్.. అలాంటి ప్రభుత్వాన్ని పరిరక్షించుకోవాల్సిన అవసరం మనపై ఉంది. అప్పు తీసుకోవడానికి వెసులుబాటు ఇవ్వకపోయినా%ూ% గుండె ధైర్యంతో ముందుకు వెళ్తున్నారు." అని మంత్రి వ్యాఖ్యానించారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లు ప్రకటన.. అనుహ్యంగా రేసులోకి రాములమ్మ

తెలంగాణ కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికపై నెలకొన్న ఉత్కంఠకు ఎట్టకేలకు తెరపడింది. సుధీర్ఘ కసరత్తు అనంతరం కాంగ్రెస్ హై కమాండ్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను ఫైనల్ చేసింది. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్ పేర్లను ఎమ్మెల్సీ అభ్యర్థులుగా కాంగ్రెస్ అధిష్టానం ఖరారు చేసింది. అసెంబ్లీలో ప్రస్తుతమున్న ఎమ్మెల్యేల బలం ప్రకారం కాంగ్రెస్ పార్టీకి 4 ఎమ్మెల్సీ సీట్లు దక్కనున్నాయి. అయితే.. పొత్తులో భాగంగా ఒక ఎమ్మెల్సీ సీటును సీపీఐకి కేటాయించింది. మిగిలిన మూడు స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించింది.

ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ఆమోదం తెలపడంతో పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను అధికారికంగా ప్రకటించారు. ఒక ఎస్సీ, ఒక ఎస్టీ, ఒక మహిళకు ఎమ్మెల్సీ సీటు కేటాయించింది కాంగ్రెస్. 2025, మార్చి 10తో నామినేషన్ల దాఖలు చేసేందుకు గడువు ముగియనుండగా.. ఒక్క రోజు ముందు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. నేడు కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయనున్నారు. కాగా, 2025 మార్చి 29తో ఎమ్మెల్యే కోటాలోని 5 ఎమ్మెల్సీ స్థానాలు ఖాళీ కానున్న విషయం తెలిసిందే.

ఈ నేపథ్యంలో ఈ ఐదు స్థానాలకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. మార్చి 1 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరించనుండగా.. మార్చి 20న ఎన్నికలు జరగనున్నాయి. ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీలోని ఎమ్మెల్యేల బలాబలాల ప్రకారం.. అధికార కాంగ్రెస్ పార్టీకి 4 సీట్లు, ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి 1 స్థానం దక్కనుంది. ఒక్క ఎమ్మెల్సీకి 21 మంది ఎమ్మెల్యేల ఓట్లు అవసరం. ఎమ్మెల్సీ టికెట్ మాజీ ఎంపీ విజయశాంతికి దక్కడం చర్చనీయాంశంగా మారింది. తొలి నుంచి ఎమ్మెల్సీ రేసులో రాములమ్మ పేరు లేదు. చివర్లో అనుహ్యంగా ఆమె పేరు తెరపైకి వచ్చింది. విజయ శాంతి నేరుగా ఢిల్లీలోనే చర్చలు ఎమ్మెల్సీ టికెట్ సాధించింది.

# వెలిగొండకు కృష్ణా, గోదావరి నీళ్లు తెస్తా: ఏపీ సీఎం చంద్రబాబు

ప్రకాశం జిల్లాలో వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి.. అటు కృష్ణా నుంచి, ఇటు గోదావరి నుంచి నీళ్లు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా ఏపీలోని ప్రకాశం జిల్లా మార్కాపురంలో శనివారం నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. "వెలిగొండ ప్రాజెక్టు ఇవ్వండి.. శ్రీశైలం నుంచి నీళ్లు తెండి.. అని మీరు అడిగితే నేనే ఫౌండేషన్ వేశాను.. మధ్యలో గత ముఖ్యమంత్రి వెలిగొండ పూర్తి చేసినట్లు, నీళ్లిచ్చినట్లు మభ్యపెట్టాడు. కానీ చేయలేదు.

ఇప్పుడు నేను చెప్తున్నా. నేనే ప్రారంభించి నీళ్లు మీకు ఇస్తా. నీళ్లుంటే సంపద వస్తుంది. నీళ్లుంటే డైనమిజం వస్తుంది. నీళ్లు ఒక భద్రత. అందుకే రెండు విధాల ఆలోచన చేస్తున్నా." అని పేర్కొన్నారు. "వెలిగొండ ప్రాజెక్టు పూర్తిచేయడం.. శ్రీశైలం నుంచి నీళ్లు తేవ డం! ఒక్కోసారి శ్రీశైలానికి నీళ్లు రాకపోయే ప్రమాదం ఉంటుంది. కనుక కొత్తగా ఒక ఆలో చన చేశాను. గోదావరిలో మిగులు జలాలు సముద్రంలోకి పోతున్నాయి.. ఆ నీళ్లను తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను. అదే పోలవరం నుంచి బనకచర్ల. మొదటి విడత పోలవరం నుంచి కృష్ణాకు తెస్తాం. కృష్ణా నుం చి నాగార్జునసాగర్? కుడి కాలువకు, బొల్లపల్లికి తెస్తాం. అక్కడి నుంచి నేరుగా వెలిగొండ కాల్వకు వస్తాయి. నల్లమల ఫారెస్ట్ మీదుగా బనకచర్లకు వెళ్తాయి.

కాబట్టి మీకు రెండు సోర్సులా నీళ్లు వస్తాయి. భవిష్యత్?లో గోదావరి నీళ్లు వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఈ జిల్లాకు, ఈ తాలూకాకు వస్తాయి. ఓ పక్క గోదావరి నీళ్లు, మరోపక్క కృష్ణా నీళ్లను కూడా అనుసంధానం చేసి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తాం. నీళ్లు తేవడమే కాదు, ప్రాజెక్టును కూడా పూర్తి చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, గోదావరి టు బనకచర్ల లింకు ప్రాజెక్టును ప్రతిపాదించిన చంద్రబాబు దాని అనుమతుల కోసం కేంద్రంపై ఒత్తిడి తెస్తున్న సంగతి తెలిసిందే.

ఈ ప్రాజెక్టును పూర్తిచేయడం ద్వారా గోదావరి నీళ్లను చూపుతూ, కృష్ణా నీటిని అటు రాయలసీమకు, ఇటు ఆంధ్రాలోంచి చాలా ప్రాంతాలకు మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలంగాణ ఇరిగేషన్ ?ఎక్స్?పర్ట్స్? ఆరోపిస్తున్నారు. తాజాగా చంద్రబాబు వ్యాఖ్యలు ఇందుకు ఊతమిస్తున్నాయని వారు పేర్కొంటున్నారు.

# ఫాల్కన్ స్కామ్‌పై ఈడి అధికారిక ప్రకటన.. సంచలన విషయాలు వెలుగులోకి

ఫాల్కన్ స్కామ్ కేసులో ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ అధికారిక ప్రకటన చేసింది. ఈ కేసులో ఈడీ సంచలన విషయాను వెల్లడించింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో చార్టర్డ్ ఫ్లైట్ ని సీజ్ చేసామని ఈడీ అధికారులు వెల్లడించారు. దుబాయ్ నుంచి వచ్చిన ఫ్లైట్ ని ఎయిర్ పోర్టులో స్వాధీన పరచుకున్నామన్నారు. ఫాల్కన్ కేసులో ప్రధాన నిందితుడు అమర్ దీప్ అమెరికాకు చెందిన కంపెనీ పేరు మీద చార్టెడ్ ఫ్లైట్ ని కొనుగోలు చేశాడన్నారు.

1.6 మిలియన్ పౌండ్స్ చెల్లించి అమర్ దీప్ ఫ్లైట్ ని కొనుగోలు చేశాడు. ఫ్లైట్లో ఇంటీరియర్ కోసం మూడు కోట్ల రూపాయలు అమర్ దీప్ చెల్లించాడు. అమర్ దీప్ కొనుగోలు చేసిన ఫ్లైట్ ని ఎయిర్ అంబులెన్స్ గా వాడుతున్నట్లు అధికారులు గుర్తించారు. అమర్ దీప్ అరబ్ దేశాల నుంచి ఇండియాకి ఎయిర్ అంబులెన్స్ గా వాడుతున్నట్లు ఈడీ గుర్తించింది. బిజినెస్ ట్రిప్పుల కోసం కూడా అమర్ దీప్ చార్టెడ్ ఫ్లైట్ ని వాడుతున్నట్లు గుర్తించారు. ఎయిర్ పోర్ట్ లో ఫ్లైట్ హ్యాండ్లింగ్ ఛార్జీల కోసం అమర్ దీప్ మరొక కంపెనీ ఏర్పాటు చేశాడు. విదేశీ వ్యక్తులతో కలిసి అమర్ దీప్ ఎయిర్ అంబులెన్స్ వ్యాపారం చేస్తున్నాడు.

కాగా నిబంధనలకు విరుద్ధంగా హవాలా విదేశీ ద్రవ్యం వ్యాపారంలో అమర్ దీప్ పై కేసు నమోదైంది. అమర్ దీప్ పై పీఎంఎల్ఏతో పాటు హవాలా సెక్షన్ కింద కేసు నమోదు చేసినట్లు ఈడీ తెలిపింది

# 11న బీఆర్ఎస్ శాసనసభా పక్ష సమావేశం



అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో ఈనెల 11 వ తేదీ మంగళవారం నాడు మధ్యాహ్నం ఒంటి గంటకు బీఆర్ఎస్ శాసనసభాపక్షం సమావేశం జరగనుంది. పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ భవన్‌లో జరగనుంది. ఈ సమావేశానికి పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరుకానున్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్రోకర్ చేతలు చేస్తుంటే...
# ఎమ్మెల్యే సామేల్ జోకర్ చేతలు చేస్తుండు

**బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఘాటు విమర్శలు**



**మోత్కూరు, మార్చి 9( క్రాంతి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా బ్రోకర్ చేతలు చేస్తుంటే... తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ తుంగతుర్తి నియోజకవర్గంలో జోకర్ చేతలు చేస్తున్నాడని బిఆర్ఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ఘాటైన విమర్శలు చేశారు. ఆదివారం ఆయన తన స్వగ్రామమైన మండలంలోని దత్తప్పగూడెం గ్రామంలోని ఇంటి వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సామెల్ నోటి నుండి పదే పదే వచ్చే పొల్లు... పొల్లు...నుజ్జు... నుజ్జు...పదాలు తాను జీర్ణించుకోలేకపోతున్నానని అన్నారు. కెసిఆర్ హయాంలో కట్టిన కాలేశ్వరం ప్రాజెక్ట నుండి వచ్చిన నీళ్లకు ఎమ్మెల్యే సామేల్ పూలు జల్లి పూజలు చేస్తున్నాడని ఎద్దేవా చేశారు. తుంగతుర్తి నియోజకవర్గంలో దోసెడు ఇసుక తీయనియ్యను అని ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి నేడు వంగమర్తి నుండి వందలాది లారీల్లో ఇసుక తరలిపోతున్న కిమ్మనకుండా ఎలా ఉండిపోతున్నావని ఎమ్మెల్యేను రామకృష్ణారెడ్డి ప్రశ్నించారు. మోత్కూరులో 40 ఫీట్ల వెడల్పుతో రోడ్డు ఎక్కడ ఉందో చూపిస్తారా అని సవాల్ విసిరారు. తమకు నచ్చిన నాయకుల వద్ద 30 ఫీట్లు... సామాన్య ప్రజానీకం ఇంటిముందు 40 ఫీట్లు రోడ్డు వెడల్పు చేయించారని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ హయాంలో ప్రారంభించిన మున్సిపల్ కార్యాలయం పూర్తి చేయించే సోయి ఎమ్మెల్యేకు లేదని విమర్శించారు. అదే విధంగా గాదరి కిషోర్ కుమార్ హయాంలో మోత్కూరు మండల విలేకరులకు ఇండ్ల స్థలాలు ఇస్తే వాటిని అప్పగించడానికి సామేలు సొమ్మేమి పోయిందని ప్రశ్నించారు. జీత, భత్యాలు లేకుండా విధులు నిర్వహించే విలేకరులకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తే మీతో పాటు మేమందరం కూడా సంతోషిస్తాం కదా...!అని ఆయన పేర్కొన్నారు. తక్షణమే విలేకరుల ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. కెసిఆర్ కల్పించిన రిజర్వేషన్ల వల్లనే ప్రస్తుత మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు చైర్మన్ అయ్యారనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఎమ్మెల్యే సామేల్ నోటికి ఎంత మాట వస్తే అంత మాట అంటున్నాడని, రాజకీయ బిక్ష పెట్టిన కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు, జగదీశ్ రెడ్డి లను తిడితే సహించేది లేదని హెచ్చరించారు.
దండాలు, దస్కాలు పెడితే గిడ్డంగుల చైర్మన్ పదవి వచ్చిందన్న విషయాన్ని మరిచి పోవద్దని చురక అంటించారు. హరీష్ రావు నీ కొడుకు పెళ్లికి ఎంత సహాయం చేసిండో మా అందరికీ తెలుసన్నారు. తల్లి లాంటి బిఆర్ఎస్ పార్టీని, అన్ని రకాలుగా సహకరించిన నాయకులను దూషిస్తుంటే తనకు బాధ కలుగుతుందని అన్నారు. గిడ్డంగుల చైర్మన్ పదవి ఇవ్వకపోతే అసలు నీ స్థానం ఎక్కడో నువ్వే ఊహించుకోవాలని ఎమ్మెల్యేను ఉద్దేశించి పేర్కొన్నారు. ఎమ్మెల్యే అయ్యాక అధికారుల మీద జులుం చేస్తున్నారని అన్నారు. తాను నిజాలు మాట్లాడుతుంటే దళిత ఎమ్మెల్యే పై అగ్రవర్ణాలు అక్కసు వెళ్లగక్కుతున్నాయని అంటున్నారని తనను తానే విమర్శించుకున్నారు. ప్రజలందరికీ రేషన్ కార్డులు, పెన్షన్లు అందించాలని డిమాండ్ చేశారు. తమ పార్టీకి చెందిన మోత్కూరు మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ తీపి రెడ్డి సావిత్రమ్మను సీటు నుండి దించివేసి ఏమి సాధించావు చెప్పాలని అన్నారు. సంవత్సర కాలంలో మున్సిపాలిటీలో అభివృద్ధి ఎంత చేశారు ప్రజలకు వివరించాలన్నారు.

మానాయకుంట-జానకిపురం రోడ్డును తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల నుండి 20% కమిషన్లు డిమాండ్లు చేస్తున్నారని ఆరోపించారు. కమిషన్లకు కక్కుర్తి పడకుండా పాలకులు అభివృద్ధి పనులు చేయాలని సూచించారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కార్యాలయం ముందు కాంట్రాక్టర్లు నిరసనకు దిగడమే కాంగ్రెస్ పాలనకు నిదర్శనమని అన్నారు. 10 కోట్లతో నియోజకవర్గంలో సిసి రోడ్లు వేయించాలని అన్నారు. పిఏసిఎస్ చైర్మన్ గా తాను, తన కుమారుడు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు చేసి నేటికీ తాము చేసిన అవినీతి ఏమిటో నిరూపించలేకపోయారని రామకృష్ణారెడ్డి సవాల్ విసిరారు. తాము చైర్మన్ గా ఉన్నప్పుడు సంవత్సరానికి సాధారణ ఖర్చులు 50 వేల నుండి 60 వేలకు మించలేదని, కానీ ప్రస్తుత చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు హయాంలో సంవత్సరానికి 5 లక్షల రూపాయలు ఖర్చుగా చూపిస్తున్నారని ఆరోపించారు. గోదామును తాము తయారు చేస్తే రంగులు వేసి మేము చేశామని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారని విమర్శించారు. పిఏసిఎస్ ను అన్ని రంగాల్లో తాము అభివృద్ధి చేశామని వివరించారు. రైతుల సౌకర్యార్థం తాము 10 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తే కాంగ్రెస్ హయాంలో కేవలం 3 కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఏర్పాటు చేశారని తెలిపారు. తాము లక్ష బస్తాలు రైతుల నుండి కొనుగోలు చేస్తే కాంగ్రెస్ హయాంలో 5000 నుండి 6000 బస్తాలు మాత్రమే కొనుగోలు చేశారని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రైతులు చీదరించుకుంటున్నారని అన్నారు. బాత్రూములు కట్టి బండలేస్తే 12 లక్షలు అవుతాయా అని, పిఏసిఎస్ లో జరిగే అవినీతిని ఆధారాలతో సహా బయటపెడతామని హెచ్చరించారు. తాను పరుష పదజాలం వాడనని, కానీ కెసిఆర్ ను, తమ పార్టీని విమర్శిస్తే చూస్తూ ఊరుకోనని అన్నారు. తాను బ్రతికినంత కాలం బిఆర్ఎస్ పార్టీలోనే కొనసాగుతానని అన్నారు. కెసిఆర్ ను మళ్లీ ముఖ్యమంత్రి చేసేదాకా తాను విశ్రమించానని చెప్పి సమావేశాన్ని ముగించారు. సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మోత్కూరు, అడ్డగూడూరు మండలాల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మోత్కూరు పట్టణ అధ్యక్షులు జంగ శ్రీను, ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేశం, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్లు కొనతం యాకూబ్ రెడ్డి, చిప్పలపల్లి మహేంద్రనాథ్, నాయకులు డాక్టర్ కోక బిక్షం, రాంపాక నాగయ్య, సామ పద్మా రెడ్డి, కొండా సో%శీ%మల్లు, అన్న%శీ%దాస్ విధ్యాసాగర్ గ్రామ శాఖ అధ్యక్షులు బండి వెంకటేష్ పొన్నె బోయిన మచ్చగిరి తదితరులు పాల్గొన్నారు.

మదర్ డైరీ, విజయ డైరీలు బకాయి బిల్లులను
# వెంటనే పాల రైతులకు చెల్లించాలి

**ఈనెల 11న జిల్లా కలెక్టరేట్ ముందు పాల రైతుల ధర్నా**

**- తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్**

మోత్కూర్ మార్చ్ 09( క్రాంతి న్యూస్): పాల రైతులకు మదర్ డైరీ నాలుగు బిల్లులు, విజయ డైరీ రెండు బిల్లులు బకాయి పడ్డ మొత్తం 85 కోట్ల రూపాయలను వెంటనే పాల రైతులకు చెల్లించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి దడిపల్లి ప్రభాకర్ సంబంధిత యాజమాన్యాలను డిమాండ్ చేశారు.అదివారం రోజున మోత్కూర్ మండల పరిధి పాలడుగు గ్రామంలో పాల రైతులతో కలిసి ఈనెల 11న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దడిపల్లి ప్రభాకర్ మాట్లాడుతూ... వ్యవసాయం తర్వాత రైతులకు పాడి పరిశ్రమ పెద్ద ఉపాధి వనరుగా ఉన్నదని అట్లాంటి ఉపాధినిస్తున్న పాడి పరిశ్రమను పాలక ప్రభుత్వాలు క్రమ క్రమంగా నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు సంస్థలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడం వల్ల ప్రభుత్వ సంస్థలైన విజయ డైరీ, మదర్ డైరీలు నష్టాల్లోకి నెట్టి వేయబడుతున్నాయని అన్నారు. దేశీయ పాలను కాకుండా విదేశీ పాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దిగుమతి చేసుకోవడం వల్ల దేశీయ పాల రైతులు తీవ్రమైనటువంటి నష్టాలకు గురవుతున్నారని అన్నారు. విదేశాల నుండి దిగుమతి చేసుకునే పాల ఉత్పత్తులపై సుంకాలను పెంచి దిగుమతులను అరికట్టాలని అన్నారు. ఉమ్మడి నల్లగొండ, రంగారెడ్డి జిల్లాలకు సంబంధించినటువంటి మదర్ డైరీ సంస్థ అప్పుల్లో కూరుకుపోయిందని అందుకు సంస్థను గట్టెక్కించాలంటే సంస్థ యొక్క ఆస్తులను అమ్మాల్సి వస్తుందని మదర్ డైరీ చైర్మన్ ప్రకటించడాన్ని తీవ్రంగా ఖండించారు. రోజుకు లక్ష 15 వేల లీటర్ల పాలను సేకరిస్తున్నటువంటి మదర్ డైరీ సంస్థ యాజమాన్యం వ్యాపారం చేయడంలో తీవ్రంగా విఫలం కావడంవల్లనే సంస్థ నష్టాలకి కారణం అన్నారు. నష్టాల్లో ఉన్న సంస్థని రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో సహకరించాలని కోరారు. సంస్థకు సంబంధించినటువంటి అధికార యంత్రాంగం, సిబ్బంది సంస్థ లాభాల్లోకి వచ్చేందుకు కావలసినటువంటి చర్యలు చేపట్టాలని అన్నారు. విజయ డైరీ ప్రభుత్వ సంస్థ అయినప్పటికీ 15 రోజులకు ఒకసారి ఇవ్వాల్సినటువంటి పాల బిల్లులను ఇవ్వకపోవడం వల్ల రైతులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రోజుకు మూడు లక్షల 50 వేల లీటర్ల పాలు సేకరించే ఇట్టి సంస్థ, సేకరించిన పాలను విక్రయించే వ్యాపారాన్ని పకడ్బందీగా చేసి సంస్థను మరింత లాభాల్లోకి తీసుకురావాలని అన్నారు. పాల ఉత్పత్తికయ్యే ఖర్చులను, పెరుగుతున్న ఇతర ముడి సరుకుల ధరలను దృష్టిలో పెట్టుకొని పాల రేట్లు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి పిట్టల చంద్రయ్య, రైతులు దడిపల్లి సుదర్శన్, ఆవుల చంద్రయ్య, పబ్బు మచ్చగిరి, బోడిగే వీరయ్య, పబ్బు మల్లిఖార్జున, ముక్కముల నర్సయ్య, శ్రీరాములు, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

**ఈ నెల 23,24,25, తేదీలలో గ్రామీణ నిరసనలు**
# 28 న తహీశీల్దార్ కార్యాలయ ముట్టడి
**సిపిఎం పోరుబాటను జయప్రదం చెయ్యాండి**
**మాటూరి బాలరాజు -సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు**




మోత్కూర్ మార్చ్ 09( క్రాంతి న్యూస్)గ్రామాలలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే పోరుబాట కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం రోజున సిపిఎం పార్టీ మండల, టౌన్ కమిటీల సమావేశం మండల కమిటీ సభ్యులు కురిమేటి యాదయ్య అధ్యక్షతన జరిగింది. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలలో ముఖ్యంగా రేషన్ కార్డులు, ఇండ్లు, ఇండ్ల స్థలాలు, మురికి కాల్వల నిర్మాణం లాంటి సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అన్నారు. సమస్యల పరిష్కారానికి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 23,24,25, తేదీలలో గ్రామీణ నిరసనలు, 28 న మండల తహీశీల్దార్ కార్యాలయం ముందు అన్ని గ్రామాల ప్రజలను సమీకరించి ధర్నా నిర్వహిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారులి

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, పట్టణ కార్యదర్శి రాచకొండ రాములమ్మ, సీఐటీయూ నాయకులు కూరేళ్ళ నర్సింహా, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురి మేటి యాదయ్య, మెతుకు అంజయ్య, సహేరా, కందుకూరి నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనం

**మజీద్ ఏ నూర్ షెడ్డు నిర్మాణానికి రూ.1.5 లక్షల విరాళం**



మోత్కూర్ మార్చి 09( క్రాంతి న్యూస్)ప్రజాసేవలో భాగంగా మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలోని మజీద్ ఏ నూర్ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం కోసం ప్రముఖ వ్యాపారవేత్త, ప్రజా సేవకుడు ఎగుమాటి రాంరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి తో కలిసి రూ. 1,50,000 ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా మజీద్ కమిటీ సభ్యులు, స్థానిక పెద్దలు రాంరెడ్డి, సోమిరెడ్డి గార్లకు కృతజ్ఞతలు తెలియజేశారు. "సమాజానికి మతసామరస్యాన్ని, ఐక్యతను ప్రోత్సహించే ఈ దాతృత్వం మనందరికీ ఆదర్శం" అని వారు పేర్కొన్నారు. ప్రజాసేవకుడు ఎగుమాటి రాంరెడ్డి మాట్లాడుతూ,"ప్రజల అవసరాలకు సహాయపడటం మన బాధ్యత. మతాన్ని మించిపోయే మనుషత్వమే అసలైన ధర్మం. ఈ చిన్న సహాయంతో మజీద్‌కు వచ్చే భక్తులకు తాను ఉపయోగపడతానంటే ఎంతో ఆనందంగా ఉంది" అని అన్నారు. పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ "సమాజంలో అర్థవంతమైన మార్పు రావాలంటే మనం ముందడుగు వేయాలి. రాంరెడ్డి చేసిన ఈ సహాయం గొప్ప విషయం. ఇది ఇతరులకు ప్రేరణగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమిరుద్దీన్, ఎండి ఖలీల్, ఎండి షాకిరుద్దీన్, జహంగీర్ పాషా, జానీ, అమీర్, అబ్బాస్, అలీముద్దీన్, ఖయ్యూం, షరీఫ్, ఖదీర్, ఇమ్రాన్, సలీం తదితరులు పాల్గొని రాంరెడ్డి, సోమిరెడ్డి గార్లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎండిన వరి పంట
## పశువులకు వదిలేసిన రైతులు

**-నీళ్లు లేక ఎండిపోతున్న పంట**
**-పొట్ట దశలో నీరు అందక అవస్థలు**
**-ఇంకుతున్న భూగర్భజలాలు.. వట్టిపోతున్న బోర్లు**
**-గొర్రెలు, మేకలకు మేతగా మారుతున్న వరి పైర్లు**
**-తీవ్రంగా నష్టపోతున్న రైతాంగం**

మోత్కూర్ మార్చ్ 09 ( క్రాంతి న్యూస్) : యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని పలు గ్రామాలలో కరువు పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి భూగర్భ జలాలు ఇంకిపోయి యాసంగిలో వేసిన పంటలు ఎండిపోతున్నాయి, పొట్ట దశలో ఉన్న వారి పేర్లు కండ్ల ముందు ఎండిపోతుంటే రైతులు కన్నీరు పెడుతున్నారు,

బోరుబావుల్లో నీటి మట్టం తగ్గి పంట ఎండిపోవడంతో పశువులకు పంటలను మేతకు వదిలిపెడుతున్న దుస్థితి నెలకొంది. ఇప్పుడే ఇలా ఉంటే వచ్చేనాటికి పరిస్థితి ఎలా ఉంటుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు పెట్టిన పెట్టుబడి మీద పడతాయని అంటున్నారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలిని రైతన్నలు అంటున్నారు.



# శ్రీ లక్ష్మీ నారాయణ టెంట్ హౌస్ ప్రారంభం



మోత్కూర్ మార్చి 09( క్రాంతి న్యూస్)యాదాద్రి భువనగిరి మోత్కూర్ మున్సిపాలిటీ 7వ వార్డు, పద్మశాలిని కాలనీలో ఆదివారం శ్రీ లక్ష్మీనారాయణ టెంట్ హౌస్ ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి రిబ్బన్ కట్ చేసి, టెంట్ హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా పైళ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ, ప్రాంత ప్రజలకు అవసరమైన వేదికలు, టెంట్ సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమైన విషయంమన్నారు. ఈ టెంట్ హౌస్ వివాహాలు, శుభకార్యాలు, ఇతర కార్యక్రమాలకు మెరుగైన సేవలను అందిస్తుందని ఆశిస్తున్నాను, అని తెలిపారు.అంతేగాక, స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు కూడా హాజరై టెంట్ హౌస్ యజమాని కొక్కుల సత్యనారాయణకు అభినందనలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి సమిరుద్దీన్, పాచికంటి లక్ష్మీన నరసయ్య, వేముల నర్సయ్య, రేగోటి సత్యనారాయణ, రేగోటి శ్రీనివాస్, మైనారిటీ నాయకులు ఎండి మునిరుద్దీన్, ఖలీల్, అమీర్, ఎండి షాకిరుద్దీన్, అబ్బాస్, జానీ, కయ్యం, జంగీర్ పాషా, అలిముద్దీన్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# టీటీడీ ఆస్థాన గాయకుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ కన్నుమూత..



తిరుపతి,09 మార్చి ( క్రాంతిన్యూస్ ): తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్యాంసుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ ఇక లేరు. 76 ఏళ్ల గరిమెళ్ల భాలకృష్ణ ప్రసాద్ గుండెపోటుతో ఆదివారం తిరుపతిలోని తన నివాసంలో కన్నుమూశారు. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ 1978 నుంచి 2006 వరకూ టీటీడీ ఆస్థాన గాయకుడిగా సేవలు అందించారు. సుమారు వేయికి పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వర కల్పన చేశారు. పిడికిట తలంబ్రాల పెండ్లి కూతురు, వినరో భాగ్యము విష్ణుకథ వంటి కీర్తనలకు బాలకృష్ణ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. సంప్రదాయ కర్ణాటక సంగీతంతో పాటుగా లలిత, జానపద సంగీతంలోనూ బాలకృష్ణ ప్రసాద్ ప్రసిద్ధులు.

మరోవైపు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ మరణంపై సీఎం నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా తన సంతాపం తెలియజేశారు. "తిరుమల తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ గారి మృతి నన్ను దిగ్భ్రాంతికి గురి చేసింది. 1978 నుంచి 2006 వరకు టిటిడిలో ఆస్థాన గాయకుడిగా పనిచేసిన గరిమెళ్ళ 600 లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేసిన గొప్ప వ్యక్తి. సంప్రదాయ కర్ణాటక, జానపద, లలిత సంగీతంలోనూ ప్రావీణ్యత కలిగిన గరిమెళ్ల, తిరుమల శ్రీ వారి సేవలో తరించారు. తన మధుర గాత్రంతో శ్రీ వేంకటేశ్వరుని కృపా కటాక్షాలకు పాత్రుడయ్యారు. అలాంటి మహనీయుడు మనల్ని వదిలి వెళ్ళడం బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని దేవుణ్ణి ప్రార్థిస్తున్నాను. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను." అంటూ చంద్రబాబు ట్వీట్ చేశారు.

మరోవైపు మంత్రి నారా లోకేష్, టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు కూడా గరిమెళ్ల మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. తిరుమల, తిరుపతి దేవస్థానం ఆస్థాన గాయకుడు గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్ మృతి చెందారన్న వార్త బాధ కలిగించిందంటూ నారా లోకేష్ ట్వీట్ చేశారు. టిటిడిలో ఆస్థాన గాయకుడిగా గరిమెళ్ళ 600లకు పైగా అన్నమాచార్య సంకీర్తనలకు స్వరకల్పన చేశారని కొనియాడారు. కర్ణాటక, లలిత, జానపద సంగీతంలో తమదైన ముద్ర వేసిన ఆయన మృతి సంగీత ప్రపంచానికి తీరని లోటని నారా లోకేష్ అభివర్ణించారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నానని నారా లోకేష్ ట్వీట్ చేశారు.

అటు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి సైతం గరిమెళ్ల మృతిపై విచారం వ్యక్తం చేశారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబీకులకు ప్రగాఢ సంతాపం తెలియజేశారు.

# పవన్ సంచలన నిర్ణయం..

## పార్టీ ఇంఛార్జి సస్పెండ్.. అదే కారణం..



అమరావతి ,09 మార్చి ( క్రాంతిన్యూస్ ): ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గం జనసేన ఇంఛార్జి వరుపుల తమ్మయ్య బాబును పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ మేరకు జనసేన పార్టీ అధికారిక ప్రకటన జారీ చేసింది. ప్రత్తిపాడు నియోజకవర్గం ఇంఛార్జి వరుపుల తమ్మయ్య బాబును అగ్రనాయకత్వం నిర్ణయం మేరకు పార్టీ నుంచి సస్పెండ్ చేస్తున్నట్లు ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రత్తిపాడు పీహెచ్‌సీ ఘటనపై అందిన నివేదికలను, వివరణలను పరిగణనలోకి తీసుకున్న మీదట ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. విధి నిర్వహణలో ఉన్న ప్రత్తిపాడు పీహెచ్‌సీ వైద్యురాలిపై.. అనుచితంగా ప్రవర్తించి, దుర్భాషలాడటం దురదృష్టకరమని అభిప్రాయపడింది.

దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున ప్రత్తిపాడు జనసేన ఇంఛార్జిగా ఉన్న వరుపుల తమ్మయ్య బాబు వీరంగం సృష్టించారు. శనివారం రోజున ప్రత్తిపాడు పీహెచ్‌సీకి వెళ్లిన వరుపుల తమ్మయ్య బాబు.. అక్కడ ఉన్న మహిళా డాక్టర్, సిబ్బందితో దురుసుగా ప్రవర్తించారు. ప్రత్తిపాడు సీహెచ్‌సీ డాక్టర్ రోడ్డు ప్రమాదంలో గాయపడిన వారికి వైద్యం చేస్తున్నారు. అయితే బాధితుల వివరాలు తమ్మయ్య బాబుకు చెప్పాలంటూ జనసేన కార్యకర్తలు డాక్టర్‌కు ఫోన్ ఇవ్వబోయారు. అయితే తాను వైద్యం చేసేటప్పుడు ఫోన్ మాట్లాడనని ఆమె తిరస్కరించినట్లు తెలిసింది. అయితే అదే సమయంలో అక్కడకు చేరుకున్న తమ్మయ్యబాబు.. తాను ఫోన్ చేస్తే మాట్లాడవా అంటూ లేడీ డాక్టర్ మీద ఆగ్రహంతో ఊగిపోయారు. నోర్ముయ్ అంటూ దురుసుగా ప్రవర్తించారు. లేడీ డాక్టర్‌తో పాటుగా అక్కడ ఉన్న వైద్య సిబ్బందితోనూ దురుసుగా ప్రవర్తించగా.. దీనికి సంబంధించిన వీడియోను ఎవరో సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు, దీంతో ఈ వీడియో వైరల్ అయ్యింది.

ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున మహిళా డాక్టర్‌పై జనసేన నేత దురుసు ప్రవర్తన అంటూ సోషల్ మీడియాలో పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో తమ్మయ్య బాబు తీరుపై జనసేన అధినేత, పవన్ కల్యాణ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జనసేన కాకినాడ అధ్యక్షుడిని ఆదేశించారు. పార్టీ నేతల నుంచి వచ్చిన నివేదికల ఆధారంగా తమ్మయ్య బాబును సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ఈ ఘటనను జనసేన పార్టీ ఖండించింది.

# శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



తిరుపతి ,09 మార్చి ( క్రాంతిన్యూస్ ): శ్రీ విశ్వావసు( నామ సంవత్సర పంచాంగాన్ని టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు (, జేఈవో వీరబ్రహ్మం ఆవిష్కరించారు. ధర్మప్రచారంలో భాగంగా టీటీడీ ప్రతి ఏడాదీ తెలుగు సంవత్సరాది అయిన ఉగాది నాటికి పంచాంగాలను ముద్రించి భక్తులకు అందిస్తుంది. ఇందులో భాగంగా రాబోయే శ్రీ విశ్వావసు నామ సంవత్సర పంచాంగాన్ని ఆకర్షణీయంగా ముద్రించింది.

టీటీడీ ఆస్థాన సిద్ధాంతి తంగిరాల వేంకట పూర్ణప్రసాద్ సిద్ధాంతి రాసిన ఈ పంచాంగాన్ని వైఖానస పండితులు ఆచార్య వేదాంతం విష్ణుభట్టా చార్యులు సులభంగా, అందరికీ అర్థమయ్యేలా రూపొందించారు. రాజాధి, నవనాయకుల ఫలితాలతోపాటు రాశిఫలాలు, వధూవర గుణమేళనము, వివాహాది సుముహూర్త నిర్ణయాలు, టీటీడీలో నిర్వహించే విశేష ఉత్సవాల విషయాలను వివరించారు.

రూ.75 విలువ గల ఈ పంచాంగం తిరుమల, తిరుపతిలో సోమవారం నుంచి భక్తులకు అందుబాటులో ఉంటుంది. మిగతా టీటీడీ సమాచార కేంద్రాలలో వచ్చే వారం నుంచి పంచాంగం అందుబాటులో ఉంటుందని అధికారులు వివరించారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్లు ఆవిష్కరణ

తిరుపతి : ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల పోస్టర్లు, ఆలయ చరిత్ర తెలియజేసే కరపత్రాలను టీటీడీ చైర్మన్ బీ ఆర్ నాయుడు, జేఈవో వి. వీరబ్రహ్మంతో ఒంటిమిట్ట కోదండరామ స్వామివారి ఆలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 6న శ్రీరామనవమి , పోతన జయంతి, ధ్వజారోహణంతో బ్రహ్మోత్సవాలు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఏప్రిల్ 9న హనుమంత వాహనం, 10న గరుడవాహనం, 11న శ్రీసీతారాముల కల్యాణం, 12న రథోత్సవం జరుగనున్నాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నామని, భక్తులు విశేష సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవోలు నటేష్ బాబు, గోవింద రాజన్, సీపీఆర్వో డాక్టర్ టి.రవి, ఎస్ఈలు వేంకటేశ్వర్లు, మనోహర్, అధికారులు పాల్గొన్నారు.



# పీలో హౌరా ఎక్స్‌ప్రెస్‌కు తప్పిన రైలు ప్రమాదం



అమరావతి,09 మార్చి ( క్రాంతిన్యూస్ ): ఆంధ్రప్రదేశ్‌లో హౌరా ఎక్స్‌ప్రెస్ రైలుకు పెను ప్రమాదం తృటిలో తప్పింది. గూడురు రైల్వే జంక్షన్ పరిధిలోని తిరుపతి జిల్లా అడవయ్యకాలనీ ప్రాంతంలో రైలు పట్టాలు విరిగిన విషయం గమనించిన స్థానికులు రెడ్ క్లాత్‌ద్వారా లోకోపైలట్ ను అప్రమత్తం చేశారు. దీంతో గమనించిన లోకోపైలట్ రైలును నిలిపివేయడంతో ప్రమాదం తప్పింది.రైల్వే సిబ్బంది హుటాహుటినా ఘటనా స్థలానికి చేరుకుని మరమ్మతు చేయడంతో గంటపాటు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. నంద్యాల జిల్లా మహానంది మండలం గాజులపల్లె వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. నంద్యాల నుంచి గుంటూరు వైపు గూడ్స్‌రైలు వెళ్తుండగా జరిగిన ఘటనలో ఒకరికి గాయాలయ్యాయి.

# ఘనంగా ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

## పాల్గొన్న ఎమ్మెల్యే పరిటాల సునీత



రామగిరి, మార్చి 9( క్రాంతిన్యూస్ ): మండలంలోని తిమ్మాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ఆంజేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే పరిటాల సునీత, పలువురు టీడీపీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నా రు. విగ్రహ ప్రతిష్ఠ అనంతరం ఉదయం 7గంటలకు పలు హోమాలు నిర్వహించారు. ఈ హోమాలలో ఎమ్మెల్యే పరిటాల సునీత, టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రత్యేక పూజలు చేయించారు. దేవాలయ నిర్మాణానికి ఎమ్మె ల్యేతో పాటు పరిటాల ట్రస్టు, టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారా యణ చౌదరి తదితరుల సహాయ సహకారాలు ఉన్నాయని గ్రామస్థ లు తెలిపారు. గ్రామస్థుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేపట్టా రు. స్వామి వారి దర్శనానికి సమీప గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు రామ్మూర్తి నాయుడు, మండల కన్వీనర్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

రామగిరి మండలపరిధిలోని వెంకటాపురం లో ఉన్న క్యాంప్ కార్యా లయంలో ఆదివారం ఎమ్మెల్యే పరిటాల సునీత రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు సంబంధించిన 16 మందికి రూ.14.96 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీచేశారు. బాధితుల సహాయార్థం ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు.



# శ్రీశైలంలో అన్న సత్రాలకు ఆదర్శనీయం కరివేణ సత్రం

## : ఒలెక్ట్రా సంస్థ చైర్మన్ కేవీ ప్రదీప్




శ్రీశైలం,09 మార్చి ( క్రాంతిన్యూస్ ): శ్రీశైల మహా క్షేత్రంలో యాత్రికులకు సేవలు అందించడంలో అఖిల భారత బ్రాహ్మణ కరివేణ నిత్యాన్నదాన సత్రం అన్ని సత్రాలకు ఆదర్శనీయంగా ఉండటం హర్షించదగినదని ఒలెక్ట్రా సంస్థ చైర్మన్ కేవీ ప్రదీప్ అన్నారు. ఆదివారం కరివేణ సత్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో కమిటీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. 136 ఏళ్ల క్రితం శ్రీశైల క్షేత్రంలో ప్రారంభమైన నిత్యాన్నదాన సత్రం యాత్రికులకు సేవలందిస్తూ ప్రస్తుతం భారతదేశంలోని ప్రముఖ క్షేత్రాల్లో శాఖలుగా విస్తరించడం అభినందనీయమని అన్నారు. దేవస్థానం సూచనలతో కులమతాలకు అతీతంగా అందరికీ అందుబాటులో ఉండేలా వసతి, భోజన సదుపాయాలు కూడా కల్పిస్తున్నట్లు సత్ర నిర్వాహకులు తెలిపారు.అదేవిధంగా అరుణాచలం, భద్రాచలంలో భవన నిర్మాణాలతోపాటు తిరుమల తిరుపతి, అయోధ్య నగరంలో కూడా కరివేణ నిత్యాన్నదాన సేవలు త్వరలో ప్రారంభించనున్నట్లు వేణుగోపాల్ తెలిపారు. ఇప్పటివరకు దేశ విదేశాల నుంచి సత్రం అభివృద్ధికి సహకరించిన దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. సమావేశంలో అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు కామరాజు నరేంద్ర, కోశాధికారి హరిహరరావు, చిదంబరరావు, ప్రదీప్ కుమార్, రామకృష్ణలు పాల్గొన్నారు.

మన క్రాంతి KR TV ఇది వాస్తవ పత్రిక...

సోమవారం 10 మార్చి 2025

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం

కుత్బుల్లాపూర్, 09 మార్చి (క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపూర్ నగర్ పరిధిలోని మంగళగౌరి షాపింగ్ మాల్‌లో ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మల్లారెడ్డి కమ్యూనిటీ మెడిసిన్ డిపార్ట్‌మెంట్ (యు. హెచ్. టి. సి.) అవగాహన కార్యక్రమం నిర్వహించింది. ఈ సందర్భంగా ఆడవాళ్ళకి వారి ఆరోగ్యం వారు అభివృద్ధి పథంలో నడవడానికి ఏమి చేయాలో డాక్టర్ దివ్య, డాక్టర్ అభిషేక్, డాక్టర్ వినీష్, డాక్టర్ సుబ్బారావు, పి.హెచ్.ఎన్ కుమారి మాట్లాడుతూ ఆరోగ్య విషయాల గురించి మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్లు (సృజన, అద్యుతి, ప్రేమచంద్ర ,దుర్గా ప్రసాద్ ) ప్రసంగించారు. పి.సి.ఓ. స్ , మెన్స్ట్రువల్ హైజీన్, ఎనిమియ గురించి హెల్త్ ఎడ్యుకేషన్ తో కూడిన చార్ట్ ల సహాయంతో అవగాహన కలిగేటట్లు జూనియర్ డాక్టర్లు బోధించడం జరిగినది. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు





## స్వర్ణ శ్రీ మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం




కుత్బుల్లాపూర్, 09 మార్చి (క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్ నగర్ 130 డివిజన్ పరిధిలోని అపురూప కాలనీ లో స్వర్ణ శ్రీ మహిళా మండలి అధ్యక్షురాలు నాగశిరోమని. ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ ఇలా మహిళలతోటి మహిళా దినోత్సవం చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ హృదయ కుమారి.సెక్రటరీ కృష్ణవేణి. వరలక్ష్మి. వనిత. డివిజన్ ప్రెసిడెంట్ తులసి. జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు. 130 డివిజన్ మహిళా జనరల్ సెక్రటరీ ప్రసన్న. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి. డివిజన్ సెక్రటరీ ద్వారంపూడి నాగిరెడ్డి. వర్కింగ్ ప్రెసిడెంట్ హరి కిరణ్. సీనియర్ నాయకులు బొబ్బ రంగారావు. ఎస్సార్ నాయక్ నగర్ మాజీ ట్రెజరర్ విల్ చైర్ డోనార్. అజయ్ కుమార్. వీల్ చైర్ అందించడం జరిగింది.




## మహిళా దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసుకుని సంబరాలు




కుత్బుల్లాపూర్, 09 మార్చి (క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రామారం 125 డివిజన్ పరిధిలోని మల్లారెడ్డి నగర్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా 125 డివిజన్ మహిళా అధ్యక్షురాలు సంధ్య రెడ్డి ఆధ్వర్యంలో కేకులు కట్ చేసి సన్మానించడం జరిగింది అదేవిధంగా ఎమ్మెల్సీ కవిత ను కలిసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు విజయరామి రెడ్డి, కస్తూరి బాలరాజు, రాజన్న, కమలాకర్, శ్రీనివాస్ యాదవ్, సహకారంతో మహిళా దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సుజాత, రాదా బాయ్, దుర్గమ్మ, పార్వతి, ఊర్మిళ, మామి షమీం, అర్చన, పలు కాలనీ మహిళలు తదితరులు పాల్గొనడం జరిగింది



## మనిషి పుట్టుక, మనుగడకు మహిళే ఆధారం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, 09మార్చి(క్రాంతిన్యూస్ ): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధి రాజీవ్ గాంధీ నగర్ లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, సినీనటి శివ పార్వతి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ. మనిషి పుట్టుక, మనుగడకు మహిళే ఆధారమని అన్నారు. ఒక ఇంటిలోని మహిళా చదువుకుంటే కుటుంబంతోపాటు తర్వాతి తరాలు ఎంతో అభివృద్ధి చెందుతాయన్నారు. మహిళలను ప్రోత్సహించినట్లయితే సమాజంలో వారికంటూ ప్రత్యేక స్థానం సాధించడంతోపాటు ఎన్నో అద్భుతాలు సృష్టిస్తారన్నారు.




**నిష్కల్మషమైన ప్రజలు తెలంగాణ ప్రజలు : సినీ నటి శివపార్వతి.**

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో మరో ముఖ్యఅతిథిగా హాజరైన సినీ నటి శివపార్వతి మాట్లాడుతూ. నేను పుట్టి పెరిగిందంతా తెనాలి అయినా, 40 ఏళ్ల క్రితం హైదరాబాద్ నగరానికి వచ్చి స్థిరపడ్డానని. తెలంగాణ ప్రజలు మనసులో ఒకటి పెట్టుకొని, బయటికి ఒకలా మాట్లాడే వారు కారని, తెలంగాణ ప్రజలంతా నిష్కల్మషమైన మనసు కలిగినవారన్నారు.

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, మాజీ కౌన్సిలర్లు గాజుల సుజాత, ప్రణయ ధనరాజ్ యాదవ్, బాలాజీ నాయక్, మాజీ కో ఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, నాయకులు బొబ్బ శ్రీనివాస్, బస్తీ వాసులు, మహిళల నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.



## పరిణామాలకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వమే వహించాలి

**- ఎస్సీ వర్గీకరణ తోనే ప్రభుత్వ ఫలితాలను చేపట్టాలి - గ్రూప్1, గ్రూప్2, గ్రూప్3 లతో పాటు అన్ని రకాల ఫలితాలను నిలుపుదల చేయాలి, - లేనియెడల ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం. -గంగారపు శ్రీనివాస్ మాదిగ ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిది, బొడ్డు శాంతి సాగర్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

ధర్మసాగర్,09 మార్చి (క్రాంతిన్యూస్ ): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం సమీపంలో మెయిన్ రోడ్డు వద్ద ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సోంపల్లి అన్వేష్ మాదిగ ఆధ్వర్యంలో వెళ్లి నిరాహార దీక్షలు మొదటి రోజు చేపట్టడం జరిగింది.




ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గంగారపు శ్రీనివాస్ మాదిగ, ఎంఎస్ పి జిల్లా అధికార ప్రతినిధి, బొడ్డు శాంతిసాగర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పైఅలాగే ఎస్సీ వర్గీకరణ కోరే దళితకులాల పై మరోకుట్ర జరుగుతుంది ఎస్సీ వర్గీకరణ అతిత్వరలో పూర్తిచేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకవైపు చర్యలు చేపడుతున్నట్లు ప్రకటిస్తూనే మరోవైపు ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికాక ముందే ఈనెల 10 నుండి గ్రూప్1ఫలితాలు ప్రకటించబోతున్నట్లు అలాగే ఈనెల 11న గ్రూప్2, 14న గ్రూప్ 3, 17న హాస్టల్ వార్డెన్ ఆఫీసర్, ఈనెల 19న ఎక్స్టెన్షన్ ఆఫీసర్,ఫలితాలు ప్రకటిస్తున్నట్లు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించినది అంటే ఎస్సీ వర్గీకరణ జరకముందుకే అన్నిరకాల ప్రభుత్వ ఉద్యోగాలను మాలలకు కట్టబెట్టాలని కుట్ర ప్రారంభమైనది దీంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేస్తున్నట్లు మాదిగలను వర్గీకరణ కోరశక్తులను భ్రమల్లో పెడుతూనే మరోపక్క మాలలఒత్తిడికి తలొగ్గి మాదిగ ప్రజలకు, ఎస్సీ వర్గీకరణ కోరే దళిత కులాలకు తీరని అన్యాయం చేయబోతుంది ఈ కుట్రాలను తక్షణమే ఎదురుకోవడం మన ముందున్న ప్రథమ కర్తవ్యం కర్తవ్యంగ గుర్తించి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ & ఎమ్మెస్ పి అనుబంధ సంఘాల ఉద్యమాన్ని ఉధృతం చేస్తూ ఎస్సీ వర్గీకరణ చట్టం అమలు అయివర్గీకరణ చట్టం ద్వారానే ఎస్సీ వర్గీకరణ ద్వారా ఉద్యోగ నియామకాలను ఉద్యోగ ఫలితాలను చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ దీక్షలో పుట్ట ప్రశాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు, మాచర్ల బాబు మాదిగ వీహెచ్పీఎస్ మండల అధ్యక్షులు, చిలుక రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి, బొడ్డు రమణాకర్ బీఆర్ఎస్ మండల నాయకులు ఎమ్మార్పీఎస్ మండల నాయకులు కొట్టె శంకర్, పుట్ట ప్రదీప్, బొడ్డు ప్రణయ్, పుట్ట చైతన్య, కమ్మపాటి స్వామి, ఎలా అభిషేకు, గంగారపు ప్రవీణ్, దేవర సంపత్, కొట్టె సృజన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించి, మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట,09 మార్చి (క్రాంతిన్యూస్ ): నర్సంపేట నియోజకవర్గం చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో గురువారం రోజున ప్రమాదవశాత్తు చెన్నారావుపేట మండలం జీడిగడ్డ తండాకు చెందిన కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం, పలువురికి గాయాలు జరిగాయి. సంఘటన జరిగిన రోజు హైదరాబాద్ లో ఉన్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి విషయం తెలుసుకుని వెంటనే ఫోన్లో డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నేడు ఎంజీఎం ఆస్పత్రికి చేరుకొని క్షతగాత్రులను పరామర్శించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లను ఆదేశించారు. ఎమ్మెల్యే దొంతి వెంట ఆర్ఎంఓ శ్రీనివాస్, కేఎంసి ఆఫీస్ సూపరింటెండెంట్ ప్రమోద్ కుమార్, నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.





## లక్కమారి కాపు సంఘం నూతన కమిటీ ఎన్నిక

సంగెం, 09 మార్చి (క్రాంతిన్యూస్ ): సంగెం మండలం కుంటపల్లి గ్రామ లక్కమారి కాపు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులు పెండ్లి లింగయ్య, అధ్యక్షుడు పెంతల సంపత్, ఉపాధ్యక్షులుగా కడ్డూరి సురేందర్, పొన్నాల మోహన్, పెండ్లి శంకర్, యార బాలచందర్, ప్రధాన కార్యదర్శి అనుముల రాజు, కోశాధికారి గోనె రామచందర్, సహాయ కార్యదర్శి పెండ్లి రవి, కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి గూడ సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ లక్కమారి కాపులు గ్రామాలలో వ్యవసాయంతో పాటు ప్రజలకు సేవ చేయటంలో ముందుంటారని, గ్రామాలలో ఏ ఆపద వచ్చినా మన దగ్గరికి వస్తారని వాళ్ళ నమ్మకాన్ని నిలబెట్టాలని అన్నారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికలలో ఏ అవకాశాన్ని వదులుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెండ్లి పురుషోత్తం రెడ్డి, మండల అధ్యక్షుడు కొట్టం రాజు, ఉపాధ్యక్షుడు పెంతల జనార్దన్, యార బాలకృష్ణ, పెంతల ప్రతాప్ రెడ్డి, పెండ్లి లింగమూర్తి, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆరోగ్య క్రాంతి
KR TV క్రాంతి
epaper.krtvnews.com

# బ్లాక్ సీడ్స్ వాళ్ళ ఇన్ని ఆరోగ్య ప్రయోజనాలా..?



హెల్త్ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ):మీకందరికీ కాలోంజీ విత్తనాల గురించి తెలిసే ఉంటుంది. వీటినే ఆంగ్లంలో బ్లాక్ సీడ్స్ అని కూడా పిలుస్తారు. వీటిని చాలా మంది సహజంగానే ఉపయోగించరు. అందువల్ల ఈ విత్తనాల గురించి చాలా మందికి తెలియదు. ఈ విత్తనాలను ఆయుర్వేదంలో ఎంతో పురాతన కాలం నుంచే ఔషధాలుగా ఉపయోగిస్తున్నారు. ఈ విత్తనాల నుంచి నూనెను తీస్తారు. కాలోంజీ విత్తనాలను రోజూ నీటిలో వేసి మరిగించి ఆ నీళ్లను తాగవచ్చు. లేదా ఈ విత్తనాలను పొడిగా చేసి మనం తినే ఆహారాలపై చల్లి తీసుకోవచ్చు. ఈ క్రమంలో బ్లాక్ సీడ్స్ వల్ల మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. బ్లాక్ సీడ్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలని వారు సూచిస్తున్నారు.

**శిరోజాలు, చర్మ సంరక్షణకు..**

బ్లాక్ సీడ్స్ లో అనేక పోషకాలు ఉంటాయి. ముఖ్యంగా ఈ విత్తనాల్లో విటమిన్లు ఎ, బి12, నియాసిన్, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి జుట్టును ఆరోగ్యంగా ఉంచుతాయి. చర్మాన్ని సంరక్షిస్తాయి. జుట్టు రాలే సమస్య ఉన్నవారు బ్లాక్ సీడ్స్‌ను వాడుతుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ విత్తనాలను పొడిగా చేసి నేరుగా జుట్టుకు లేదా చర్మానికి అప్లై చేయవచ్చు. దీని వల్ల శిరోజాలు, చర్మం సంరక్షించబడతాయి. జుట్టు రాలడం తగ్గుతుంది. జుట్టు ఒత్తుగా పెరుగుతుంది. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. యవ్వనంగా కనిపిస్తారు. ముఖంపై ఉండే మొటిమలు, మచ్చలు పోతాయి.

**ఒత్తిడి, ఆందోళనకు..**

బ్లాక్ సీడ్స్‌లో అనేక రకాల సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. మైండ్ రిలాక్స్ అయ్యేలా చేస్తాయి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది. తీవ్రమైన ఒత్తిడితో సతమతం అవుతున్న వారు బ్లాక్ సీడ్స్‌ను వాడితే ఫలితం ఉంటుంది. రాత్రి పూట నిద్ర కూడా చక్కగా పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి బ్లాక్ సీడ్స్ ఎంతో మేలు చేస్తాయి. ఈ విత్తనాలను తీసుకోవడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చువుతాయి. ఫలితంగా కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు.

**శ్వాసకోశ సమస్యలకు..**

బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యంగా అలర్జీలు, ఆస్తమా వంటివి ఉన్నవారికి మేలు జరుగుతుంది. బ్లాక్ సీడ్స్‌లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యవస్థను ప్రశాంత పరుస్తాయి. దీంతో శ్వాస సరిగ్గా లభిస్తుంది. దగ్గు, జలుబు నుంచి సైతం ఉపశమనం పొందవచ్చు. బ్లాక్ సీడ్స్ లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. క్యాన్సర్ కణాలు పెరగకుండా అడ్డుకోవచ్చు. బ్లాక్ సీడ్స్‌లో ఉండే యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు మెటబాలిక్ సింద్రోమ్, ఆటో ఇమ్యూన్ వ్యాధులు వంటి సమస్యలను తగ్గించడంలో సమర్థవంతంగా పనిచేస్తాయి. దీంతో ఆయా వ్యాధులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా బ్లాక్ సీడ్స్‌ను తీసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

# పింక్ కలర్ జామ పండ్లతో చాలా ప్రయోజనాలు

హెల్త్ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ):జామ పండ్లు ప్రస్తుతం మనకు దాదాపుగా ఏడాది పొడవునా అన్ని సీజన్లలోనూ లభిస్తున్నాయి. జామ పండ్లను చాలా మంది ఇష్టంగా తింటుంటారు. వీటిల్లో రెండు రకాల పండ్లు ఉంటాయనే విషయం తెలిసిందే. తెలుపు రంగు పండ్లను మనం ఎక్కువగా చూస్తుంటాం. అలాగే పింక్ రంగులో ఉండే జామ పండ్లు కూడా మనకు దర్శనమిస్తుంటాయి. అయితే పింక్ కలర్ జామ పండ్లను సూపర్ ఫుడ్‌గా పిలుస్తారు. ఎందుకంటే ఇవి మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయి. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటిన్, యాంథో సయనిన్స్ అధికంగా ఉంటాయి. అందుకనే అవి పింక్ రంగులో ఉంటాయి. ఈ క్రమంలోనే పింక్ రంగు జామ పండ్లను కూడా తరచూ ఆహారంలో భాగం చేసుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.



**గుండె ఆరోగ్యానికి..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. అలాగే ఈ పండ్లలో పొటాషియం, పెక్టిన్ కూడా ఎక్కువగానే ఉంటాయి. 100 గ్రాముల పింక్ కలర్ జామ పండ్లను తింటే 20 శాతం ఫైబర్ లభిస్తుంది. అలాగే విటమిన్లు ఎ, బి1 (థయామిన్), బి2 (రైబో ఫ్లేవిన్), బి3 (నియాసిన్), విటమిన్ ఇ కూడా ఈ పండ్లను తినడం వల్ల మనకు లభిస్తాయి. కనుక పింక్ కలర్ జామ పండ్లను పోషకాలకు నెలవుగా చెప్పవచ్చు. ఈ పండ్లను తింటే పోషకాహార లోపం నుంచి బయట పడవచ్చు. పింక్ కలర్ జామ పండ్లలో ఫైబర్, పెక్టిన్ అధికంగా ఉండడం వల్ల ఈ పండ్లను తింటే శరీరంలోని చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గుతుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు.

**రోగ నిరోధక వ్యవస్థకు..**

పింక్ కలర్ జామ పండ్లలో విటమిన్ సి అధికంగా ఉంటుంది కనుక ఈ పండ్లను తింటే రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. 100 గ్రాముల జామ పండ్లను తింటే 228 మిల్లీగ్రాముల మేర విటమిన్ సి లభిస్తుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా చేస్తుంది. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మనల్ని రోగాల బారి నుంచి రక్షిస్తుంది. పింక్ కలర్ జామ పండ్లలో బీటా కెరోటీన్, యాంథో సయనిన్స్, లైకోపీన్ అధికంగా ఉంటాయి. ఇవి యాంటీ ఆక్సిడెంట్లలా పనిచేస్తాయి. దీంతో శరీరంలోని ఫ్రీ ర్యాడికల్స్ నిర్మూలించబడతాయి. వీటి వల్ల చర్మ కణాలు డ్యామేజ్ అవకుండా అడ్డుకోవచ్చు. దీంతో చర్మం ఎల్లప్పుడూ కాంతివంతంగా కనిపిస్తుంది. యవ్వనంగా మారుతారు.

**అధిక బరువు తగ్గేందుకు..**

పింక్ కలర్ జామ పండ్లలో క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే ఈ పండ్లలో ఫైబర్, నీరు ఎక్కువగా ఉంటాయి. కనుక ఈ పండ్లను తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆహారాన్ని తక్కువగా తీసుకుంటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయ పడుతుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు పింక్ కలర్ జామ పండ్లను కచ్చితంగా ఆహారంలో భాగం చేసుకోవాలి. అలాగే ఈ పండ్లను తింటే శరీరంలో రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఈ పండ్లలో పొటాషియం అధికంగా ఉంటుంది కనుక రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ కంట్రోల్ లో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటే ఎంతో మేలు జరుగుతుంది. ఇలా పింక్ కలర్ జామ పండ్లతో మనం అనేక అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కనుక ఇవి మీకు కనిపిస్తే విడిచిపెట్టకుండా తినండి.

# మహిళలకు మెరిసే అందం కోసం మందార పువ్వు

హెల్త్ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ): సాధారణంగా ప్రతి మహిళ తన ముఖం చాలా అందంగా కనిపించాలని కోరుకుంటుంది. దీనికోసం తరచుగా బ్యూటీ పార్లర్లకు వెళ్తుంటారు. ఇంకా మరికొందరు ఖరీదైన క్రీములను కొని ముఖాలకు రాసుకుంటారు. అయితే వీటితో డబ్బు వృధా. మెరిసే అందం కోసం మందార పువ్వుతో పొందవచ్చు. ఎలాగో చూద్దాం.. మందార పువ్వు, దాని ఆకులను సాధారణంగా జుట్టును మృదువుగా, ఆరోగ్యంగా మార్చడానికి ఉపయోగిస్తారు. ముఖాన్ని అందంగా తీర్చిదిద్దుకోవడానికి మందార పువ్వులను ఉపయోగించవచ్చు.



మందార పువ్వులతో తయారు చేసిన ఈ ఫేస్ ప్యాక్ కేవలం ఒక వారంలోనే ముఖాన్ని కాంతివంతంగా మారుస్తుంది. దీన్ని ఎలా చేయాలో చూద్దాం. తాజాగా కోసిన 10 మందార పువ్వులను తీసుకోవాలి. ఇప్పుడు ఒక పాత్రలో అర లీటరు నీరు పోసి మరిగించాలి. నీరు వేడెక్కిన తర్వాత, దానికి మందార పువ్వును వేయాలి. మందార పువ్వు జెల్ రూపం మారిన తర్వాత.. ఆ జెల్‌తో సున్నితంగా మసాజ్ చేయండి. ముఖానికి మాత్రమే కాకుండా, మీ చేతులు, కాళ్ళు, మెడకు కూడా అప్లై చేయవచ్చు. 20 నిమిషాలు అలాగే ఉంచి, ఆపై మీ ముఖాన్ని చల్లటి నీటితో కడగాలి. ఇలా చేయడం వల్ల మీ ముఖంలోని మురికి, మచ్చలు, నల్లటి మచ్చలు తొలగిపోయి, ముఖం ప్రకాశవంతంగా మారుతుంది. స్నానానికి ముందు ఏడు రోజులు ఇలా చేస్తే, ముఖం ఏడు రోజుల్లో కాంతివంతంగా మారుతుంది.

# పులి త్రేన్పులు వస్తున్నాయా? జీలకర్ర నీరు తాగి చూడండి

హెల్త్ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ):జీలకర్రతో చేసే జీరా వాటర్, గోరువెచ్చని నీటిలో కాస్తంత జీలకర్ర వేసుకుని వాటిని వడకట్టి తాగితే ఆరోగ్యానికి మేలు జరుగుతుంది. ఆ ప్రయోజనాలు ఏమిటో తెలుసుకుందాము.జీరా వాటర్ తక్కువ కేలరీలు కలిగి వుంటాయి.జీరా వాటర్ యాంటీ ఆక్సిడెంట్లతో నిండి ఉంటుంది.జీరా వాటర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది.జీరా వాటర్ మెటబాలిజం పెంచుతుంది, కొవ్వును కరిగిస్తుంది. స్థూలకాయాన్ని దూరంగా ఉంచాలంటే జీరా వాటర్ తాగుతుండాలి.క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించే గుణం జీరా వాటర్‌కి వుంది.శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో జీరా వాటర్ సాయపడుతుంది.





# క్రీడలు





# భారత్‌దే ఛాంపియన్స్ ట్రోఫీ




అద్వితీయమైన ప్రదర్శనతో టీమిండియా మరోసారి విశ్వవిజేతగా నిలిచింది. అసాధారణ ప్రదర్శనతో ఓటమెరుగని జట్టుగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని సొంతం చేసుకుంది. ఆదివారం ఉత్కంఠగా సాగిన ఫైనల్లో టీమిండియా 4 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించి ముచ్చటగా మూడో సారి ఈ మినీ ప్రపంచకప్‌ను ముద్దాడింది.




ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లకు 251 పరుగులు చేసింది. మైకేల్ బ్రేస్‌వెల్(40 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 53 నాటౌట్), డారిల్ మిచెల్(101 బంతుల్లో 3 ఫోర్లతో 63) హాఫ్ సెంచరీలతో రాణించారు. భారత బౌలర్లలో వరుణ్ చక్రవర్తీ(2/45), కుల్దీప్ యాదవ్(2/40) రెండేసి వికెట్లు తీయగా... మహమ్మద్ షమీ(1/74), రవీంద్ర జడేజా(1/30) తలో వికెట్ పడగొట్టారు.


అనంతరం భారత్ 49 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 254 పరుగులు చేసి గెలుపొందింది. రోహిత్ శర్మ(83 బంతుల్లో 7 ఫోర్లు, 3 సిక్స్‌లతో) శతకం చేజార్చుకోగా.. శ్రేయస్ అయ్యర్(62 బంతుల్లో 2 ఫోర్లు, 2 సిక్స్‌లతో 48) హాఫ్ సెంచరీ మిస్ చేసుకున్నాడు. కేఎల్ రాహుల్(33 బంతుల్లో ఫోర్, సిక్స్‌తో 34 నాటౌట్) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. న్యూజిలాండ్ బౌలర్లలో మిచెల్ సాంట్నర్ (2/46), మైకేల్ బ్రేస్‌వెల్(2/28) రెండేసి వికెట్లు తీయగా.. రచిన్ రవీంద్ర, కైల్ జెమీసన్ చెరో వికెట్ పడగొట్టాడు.



**రోహిత్ మార్క్ బ్యాటింగ్..**

లక్ష్యచేధనకు దిగిన టీమిండియాకు ఓపెనర్లు రోహిత్ శర్మ, శుభ్‌మన్ గిల్ అదిరిపోయే ఆరంభాన్ని అందించారు. రెండో బంతినే తన ట్రేడ్ మార్క్ ఫుల్ షాట్‌తో సిక్సర్ తరలించిన రోహిత్ శర్మ దూకుడుగా ఆడాడు. శుభ్‌మన్ గిల్(31) నిదానంగా ఆడినా.. రోహిత్ వేగంగా పరుగులు రాబట్టాడు. దాంతో పవర్ ప్లేలోనే టీమిండియా వికెట్ నష్టపోకుండా 64 పరుగులు చేసింది. రోహిత్ శర్మ 41 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. క్రీజులో పాతుకుపోయిన ఈ జోడీని మిచెల్ సాంట్నర్.. గ్లేన్ ఫిలిప్స్ స్టన్నింగ్ క్యాచ్‌తో విడదీసాడు. శుభ్‌మన్ గిల్‌ను కళ్లు చెదిరే క్యాచ్‌తో పెవిలియన్ చేర్చాడు. దాంతో తొలి వికెట్‌కు నమోదైన 105 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది.





**నిరాశపర్చిన కోహ్లీ..**

ఆ వెంటనే క్రీజులోకి వచ్చిన విరాట్ కోహ్లీ(1) మైకేల్ బ్రెస్‌వెల్.. వికెట్ల ముందు బోల్తా కొట్టించాడు. రివ్యూ తీసుకున్నా ఫలితం లేకుండా పోయింది. దాంతో వరుసగా రెండు ఓవర్లు మెయిడిన్ అయ్యి టీమిండియా బ్యాటర్లపై ఒత్తిడి పెరిగింది. రచిన్ రవీంద్ర బౌలింగ్‌లో భారీ షాట్ ఆడే ప్రయత్నంలో రోహిత్ శర్మ స్టంపౌటయ్యాడు. ఈ పరిస్థితుల్లో క్రీజులోకి వచ్చిన అక్షర్ పటేల్‌తో కలిసి శ్రేయస్ అయ్యర్ ఆచితూచి ఆడాడు.



**ఆదుకున్న అయ్యర్..**

ముందుగా ఓ భారీ సిక్సర్‌తో ఒత్తిడి తగ్గించిన అయ్యర్.. వీలుచిక్కిన బంతిని బౌండరీకి తరలించాడు. అతను ఇచ్చిన ఓ సునాయస క్యాచ్‌ను కైల్ జెమీసన్ నేలపాలు చేశాడు. అయితే ఆ కాసేపటికే శ్రేయస్ అయ్యర్‌ను మిచెల్ సాంట్నర్ పెవిలియన్ చేర్చాడు. దాంతో మళ్లీ మ్యాచ్ ఉత్కంఠగా మారింది. క్రీజులోకి వచ్చిన రాహుల్ సాయంతో అక్షర్ పటేల్ జట్టు స్కోర్‌ను 200 ధాటించాడు. కానీ అనవసర షాట్ ఆడి క్యాచ్ ఔట్‌గా పెవిలియన్ చేరాడు. క్రీజులోకి వచ్చిన హార్దిక్ పాండ్యా ఓ భారీ సిక్సర్ బాదడంతో టీమిండియా విజయం లాంఛనమే అని అంతా అనుకున్నారు. కానీ అతను కూడా అనవసర షాట్‌తో పెవిలియన్ చేరాడు. బ్యాటింగ్‌కు వచ్చిన రవీంద్ర జడేజాతో కలిసి రాహుల్.. సింగిల్స్‌తో విజయం దిశగా జట్టును నడిపించాడు. జడేజా బౌండరీతో విజయలాంఛనాన్ని పూర్తి చేశాడు.

## గ్లెన్ ఫిలిప్స్ కళ్లు చెదిరే క్యాచ్.. క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమం

స్పోర్ట్స్ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ):క్రికెట్ చరిత్రలోనే అత్యుత్తమమైన క్యాచ్ నమోదైంది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీ-2025 ఫైనల్లో గ్లెన్ ఫిలిప్స్ ఈ క్యాచ్‌ను అందుకున్నాడు. మిచెల్ సాంట్నర్ బౌలింగ్‌లో శుభ్‌మన్ గిల్ ఆడిన షాట్‌ను (కవర్స్ దిశగా) ఫిలిప్స్ అమాంతం గాల్లోకి ఎగిరి పట్టేసుకున్నాడు. ఈ క్యాచ్‌ను ఫిలిప్స్ సైతం నమ్మలేకపోయాడు. క్యాచ్ పట్టిన తర్వాత




కింద కూర్చుని క్యాచ్ పట్టానా అన్నట్లు ఎక్స్‌ప్రెషన్ పెట్టాడు.

ఈ క్యాచ్‌ను చూసి గిల్ నోరెళ్లపెట్టాడు. ఈ క్యాచ్ తర్వాత దుబాయ్ స్టేడియంలో నిశ్శబ్దం ఆవహించింది. అప్పటిదాకా భారత్‌కు సపోర్ట్ చేసిన ప్రేక్షకులు ఫిలిప్స్ క్యాచ్ చూసి షాక్‌లో ఉండిపోయారు. అస్సలు సాధ్యంకాని క్యాచ్‌ను పట్టడంతో అభిమానులు ఫిలిప్స్‌కు జేజేలు పలుకుతున్నారు. ఈ క్యాచ్‌ను సంబంధించిన వీడియో సోషల్‌మీడియాను షేక్ చేస్తుంది.

ఫిలిప్స్ మనిషా లేక పక్షా అని నెటిజన్లు చర్చించుకుంటున్నారు. ఫిలిప్స్ ఇదే టోర్నీలో విరాట్ కోహ్లి క్యాచ్‌ను (గ్రూప్ దశ మ్యాచ్‌లో) కూడా ఇలాగే నమ్మశక్యంకాని రీతిలో పట్టుకున్నాడు. ఆ క్యాచ్‌ను ఇది తలదన్నేలా ఉంది. క్యాచెస్ విన్ మ్యాచెస్ అన్న నానుడుని ఫిలిప్స్ నిజం చేస్తాడేమో చూడాలి.




## అందరూ లాభపడ్డారు.. నాకు రూపాయి ఇవ్వలేదు

మూవీన్యూస్,09మార్చి(క్రాంతిన్యూస్):హిందీతోపాటు పలు తెలుగు చిత్రాల్లోనూ స్పెషల్ సాంగ్స్‌లో కనిపించి ప్రేక్షకులను అలరించారు నటి నోరా ఫతేహి . తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె కెరీర్ విషయంలో తాను ఎదుర్కొన్న ఇబ్బందుల గురించి మాట్లాడారు. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్‌లో కనిపించినందుకు తనకు ఒక్క రూపాయి కూడా ముట్టని రోజులు ఉన్నట్లు చెప్పారు. తాను చేసిన పాటలు మాత్రం ఆయా సినిమాల కలెక్షన్స్‌లో కీలక పాత్ర పోషించాయని అన్నారు.

'పలు సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌కు డ్యాన్స్ చేసి నేనెంతో గుర్తింపు తెచ్చుకున్నా. అవి ఇంటర్నెట్‌లో విశేష ఆదరణ సొంతం చేసుకున్నాయి. సినిమా విజయం, బాక్సాఫీస్ కలెక్షన్స్ విషయంలో కీలక పాత్ర పోషించాయి. దీని వల్ల నేను తప్ప అందరూ లాభపడుతున్నారని ఒకానొక సమయంలో అర్థమైంది. ఎందుకంటే ఆయా చిత్రబృందాలకు యూట్యూబ్‌తోపాటు వివిధ మార్గాల నుంచి రెవెన్యూ వస్తుంది. కానీ, నిర్మాతలు మాత్రం పారితోషికంగా నాకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. ఉచితంగా నేను వాళ్లకు వర్క్ చేశా. బయట ఎక్కడైనా ప్రదర్శనలు ఇచ్చినప్పుడు మాత్రమే నాకు డబ్బు ముట్టేది. వ్యవస్థపై పోరాటం చేయాలని లేదు. అలాగని డబ్బు లేకుండా కేవలం పేరు మాత్రమే సొంతం చేసుకుంటే ఏం లాభం. భవిష్యత్తులో నా కుటుంబానికి ఏం ఇవ్వగలను. అందుకు అనుగుణంగా వర్క్ చేస్తున్నా. గుర్తింపుతోపాటు రెవెన్యూ కూడా అందుకునేలా పనిచేయాలనుకుంటున్నా" అని నోరా ఫతేహి తెలిపారు. స్పెషల్ సాంగ్స్‌లో వర్క్ చేయడానికి ఎలాంటి సమస్య లేదని ఆమె తెలిపారు. తనకు అవకాశాలు ఇస్తున్న దర్శక నిర్మాతలకు ఆమె ధన్యవాదాలు చెప్పారు. నోరా ఇదే విషయాన్ని గతంలోనూ వెల్లడించారు. కొంతమంది నిర్మాతల తీరు వల్ల కెరీర్ ఆరంభంలో తాను ఇబ్బందిపడ్డానని అన్నారు. అయితే డబ్బు కంటే గుర్తింపు పొందాలనే ఉద్దేశంతోనే వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నానని తెలిపారు. 'టెంపర్', 'బాహుబలి' 'కిక్ 2', 'షేర్', 'మట్కా' వంటి చిత్రాల్లో స్పెషల్ సాంగ్స్‌కు ఆమె వర్క్ చేశారు.


## రెండు చిత్రాల్లో.. ద్విపాత్రాభినయం



మూవీ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ):కథానాయకుడు సూర్య రాబోయే సినిమాల్లో వరుసగా ద్విపాత్రాభినయాలతో అలరించనున్నారా? అవుననే అంటున్నాయి తమిళ సినీ వర్గాలు. ప్రస్తుతం ఆయన ఆర్జే బాలాజీ దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. దీన్ని డ్రీమ్ వారియర్ పిక్చర్స్ సంస్థ నిర్మిస్తోంది. త్రిష కథానాయిక. చిత్రీకరణ దశలో ఉన్న ఈ పాన్ ఇండియా చిత్రంలో సూర్య న్యాయవాదిగా.. అయనార్‌గా రెండు పాత్రల్లో కనువిందు చేయనున్నట్లు సమాచారం. ప్రస్తుతం అయనార్ పాత్రకు సంబంధించిన సన్నివేశాల చిత్రీకరణ కొనసాగుతున్నట్లు తెలిసింది. ఇది ఆధ్యాత్మిక అంశాలతో నిండిన యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఇక ఈ సినిమా తర్వాత సూర్య చేయనున్న 'వాడివాసల్'లోనూ.. ఆయన తండ్రీ–కొడుకుగా ద్విపాత్రాభినయంతో అలరించనున్నట్లు తెలుస్తోంది. దీనికి వెట్రిమారన్ దర్శకుడిగా వ్యవహరించనున్నారు.

## '2018' దర్శకుడితో చేతులు కలుపనున్న శివ కార్తికేయన్.!

మూవీ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ): అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న తమిళ



నటుడు శివ కార్తికేయన్ మరో క్రేజీ దర్శకుడితో చేతులు కలుపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే ఏఆర్ మురుగదాస్‌తో మదరాసి, సుధా కొంగరాతో పరాశక్తి సినిమాలు చేస్తున్న ఈ స్టార్ హీరో తాజాగా మలయాళం దర్శకుడితో సినిమా చేయబోతున్నట్లు తెలుస్తుంది. 2018 అంటూ వచ్చి హిట్ అందుకున్న మలయాళం దర్శకుడు జూడ్ ఆంటోనీ జోసెఫ్‌తో శివ కార్తికేయన్ సినిమా చేయబోతున్నట్లు సమాచారం. శివ కార్తికేయన్‌తో వస్తున్న ప్రాజెక్ట్‌ను AGS ఎంటర్‌టైన్‌మెంట్ నిర్మించబోతుందని సమాచారం. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## అవారా' సినిమాకి నయనతారని హీరోయిన్‌గా అనుకున్నాం : లింగుస్వామి



మూవీ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ): తమిళ నటుడు కార్తీ కెరీర్‌లో మైలురాయిగా నిలిచిపోయిన చిత్రాలలో అవారా సినిమా ఒకటి. ఈ సినిమాకు పందెంకోడి దర్శకుడు లింగుస్వామి దర్శకత్వం వహించగా.. తమన్నా కథానాయికగా నటించింది. 2010లో తమిళంలో పయ్యా తెలుగులో అవారా అంటూ వచ్చి బ్లాక్ బస్టర్ అందుకుంది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ సినిమా ఎక్కువ కలెక్షన్లు రాబట్టింది. ఇక ఈ సినిమాలో యువన్ శంకర్ రాజా అందించిన పాటలు కూడా చార్ట్ బస్టర్‌గా నిలిచాయి. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని తాజాగా పంచుకున్నాడు దర్శకుడు లింగుస్వామి. ఒక ఇంటర్వ్యూలో లింగుస్వామి మాట్లాడుతూ.. పయ్యా (అవారా) చిత్రంలో మొదట హీరోయిన్‌గా నయనతారను అనుకున్నాం. అయితే లాస్ట్ మినిట్‌లో నాకు నయనతారకి సెట్ కాకపోవడంతో ఇందులోకి తమన్నాని హీరోయిన్‌గా తీసుకున్నాం. ఈ సినిమా చేసినప్పుడు తమన్నా వయస్సు 19 నుంచి 20 ఏండ్లు ఉండవచ్చు. అలాగే పయ్యా చిత్రం రోడ్ ఫిల్మ్ కావడంతో కారవాన్ తీసుకురాలేదు. అయితే తమన్నా డ్రెస్ మార్చుకోవాలి అనుకున్నప్పుడు సినిమా యూనిట్ వాళ్లే కారును చీరతో కవర్ చేయడం అప్పుడు మార్చుకోవడం చేసేది. సినిమా పట్ల తన అంకితభావం చూసి నేను షాక్ అయ్యాను అంటూ లింగుస్వామి చెప్పుకోచ్చాడు.

## ఈ ఏడాదిలో 'వెలకమ్ టు ది జంగిల్'

మూవీ న్యూస్ ,09 మార్చి(క్రాంతిన్యూస్ ):బాలీవుడ్ కథానాయకుడు అక్షయ్ కుమార్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'వెల్‌కమ్ టు ది జంగిల్'. కామెడీ డ్రామా నేపథ్యంలో అహ్మద్ ఖాన్ తెరకెక్కిస్తున్నారు. జ్యోతిదేశ్ పాండే, ఫిరోజ్ ఎ.నడియాడ్ వాలా సంయుక్తంగా నిర్మిస్తున్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫిరోజ్ నడియాడ్ వాలా ఈ సినిమా గురించి పలు విశేషాలు పంచుకున్నారు. "యాక్షన్, కామెడీ మేళవింపుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. మునుపెన్నడూ చూడని సన్నివేశాలతో తెరకెక్కుతున్న ఈ చిత్రం ప్రేక్షకులను కచ్చితంగా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రాన్ని ఈ ఏడాదిలోనే విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం" అని ఆయన అన్నారు. 'వెల్‌కమ్' ఫ్రాంచైజీల్లో భాగంగా రూపొందుతున్న మూడో చిత్రమిది. ఇందులో దిశా పటానీ, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, రవీనా టాండన్, తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



Printed, Published and owned by ----------------------, Printed at ----------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com